# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక




లోకేశ్ నాయకత్వ పటిమ నిరూపించుకున్నారు..
2 లో..


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 97 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 28 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 97 28-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-








# కార్యకర్తలే.. మా బలం..

- ఎత్తిన జెండా దించని వారే మా బలం , బలగం
- పార్టీ కోసం ప్రాణ త్యాగం వెలకట్టలేనిది
- ఈసారి కడపలో 10 సీట్లు గెలవాలి
- విధ్వంస పాలన నుంచి వికసిత్ ఏపికి సాగుతున్నాం
- మహానాడులో తొలి ప్రసంగం చేసిన చంద్రబాబు

కడప మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడప - కార్యకర్తల పోరాటం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎత్తిన జెండా దించకుండా కార్యకర్తలు పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కారని పేర్కొన్నారు. అంతేకాదు.. అక్రమ కేసులు పెట్టి హింసించారన్నారు. ఇక ప్రశ్నించిన కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని ఆయన తెలిపారు. పసుపు సింహం చంద్రన్నను దారుణంగా చంపారన్నారు.

3 లో..











## నా తెలుగు కుటుంబం పేరుతో

# 6 శాసనాలు తీసుకొచ్చాం

- తెలుగు జాతి-విశ్వ ఖ్యాతి
- పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్
- స్త్రీ శక్తి
- అన్నదాతకు అండగా
- యువగళం
- కార్యకర్తే అధినేత

ఈ 6 శాసనాలు

- తప్పకుండా అమలు చేస్తాం
- కాలానుగుణంగా పార్టీలో విధానపరమైన మార్పులు తీసుకురావాలన్న లోకేశ్
- సరికొత్త ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
- అధికారంలో ఉన్నా%ౌ% ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే పార్టీ నారా లోకేష్

కడప మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

"కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచన విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్దాంతం స్ఫూర్తితో





ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి" అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

- తరువాయి 2లో..



## తెలుగుదేశం జెండా..

# తెలుగు జాతికి అండ

### అచ్చెన్నాయుడు

కడప మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడప %-% తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీమ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## సినిమా హాళ్ల నిర్వహణ..

# పకడ్బందీగా ఉండాలి

- థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు
- నా సినిమా అయినా సరే టికెట్ ధరల పెంపు కావాలంటే ఫిలిం ఛాంబర్ ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించాలి
- సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలి
- ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దు



అమరావతి మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని... ఆ దిశగా సంబంధిత

- తరువాయి 2లో..

# వల్లభనేని వంశీకి హైకోర్టులో నిరాశ..

అమరావతి మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆశించిన ఉపశమనం లభించలేదు. ఆయన దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌పై తక్షణమే విచారణ



చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై వచ్చే గురువారం విచారణ జరుపుతామని న్యాయస్థానం స్పష్టం చేసింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# యువతే టార్గెట్‌గా 'సైబర్' రాకెట్

విదేశీ ఉద్యోగాల పేరున మోసాలు ఎన్నో సాగుతున్నాయి. ఈ ఉచ్చులోపడి వేలాది మంది విదేశాల్లో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. అక్కడ హింసలను భరించి వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటువంటి సైబర్ బానిసత్వంలో బాధితులైన వారిని కేంద్ర ప్రభుత్వం రక్షించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినాసరే చాపకింద నీరులా ఈ సైబర్ బానిసత్వ రాకెట్ అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్, బ్యాంకాక్, మయన్మార్ వంటి దేశాల్లో సాగుతుండడం విశేషం. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం వస్తుందని, ప్రతినెలా లక్ష రూపాయలు వస్తాయని ఏజెంట్లు ఆశ చూపించడంతో తెలంగాణకు చెందిన కొంతమంది యువకులు దగాపడ్డారు. మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగామారి బలవంతంగా సైబర్ వెట్టి చాకిరీకి గురవుతున్న 2000 మందికి ఇటీవల కేంద్రం చొరవతో విముక్తి లభించడం విశేషం.

బాధితుల కథనం ప్రకారం ఏజెంట్లు ముంబై మీదుగా బ్యాంకాక్‌కు విమానంలో తరలించారు. అక్కడ నుంచి పొరుగుదేశాలకు అక్రమ రవాణా చేశారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని ఎన్ఆర్ఐలను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు సాగించేలా వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ క్రైమ్ శిక్షణకోసం భారతీయులను లావోస్‌కు పంపిన దాఖలాలు కూడా బయటపడ్డాయి. అంతర్జాతీయ సైబర్ బానిసత్వ రాకెట్‌లో ఇద్దరు ప్రధాన నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేయగలిగింది. ఈ ఇద్దరు నిందితుల్లో ఒకరు గుజరాత్‌కు చెందిన హితేష్ అర్జన సౌమ్య కాగా, మరొకరు హైదారాబాద్‌కు చెందిన కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్. కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్‌ను మే 19న కోల్‌కతాలోని నేతాజీ సుబాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. లుక్ అవుట్ నోటీస్ ప్రకారం లావోస్ నుండి వచ్చిన తరువాత అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. హితేష్ అర్జన సౌమ్యను ఢిల్లీలో అరెస్టు చేయగలిగారు.

హోం మంత్రిత్వశాఖ సమన్వయంతో సైబర్ బానిసత్వానికి గురైన అనేక మంది బాధితులతో అతను ఇటీవల మయన్మార్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కంబోడియా, మయన్మార్, లావోస్‌ల్లోని అక్రమ సైబర్ కాల్ సెంటర్ల నుంచి రక్షించబడిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం. బాధితుల్లో కొందరిని థాయ్‌లాండ్‌లో ఒక్కొక్కరని 5000 డాలర్లకు అమ్మేయడం కూడా జరిగింది. తెలంగాణకులోని కొహెడ్‌కు చెందిన బాధితుడు తన అనుభవం చెబుతూ బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో మంచి జాబ్ ఉందని ఏజెంట్ నమ్మించాడని, తీరా అక్కడకు వెళ్లాక రోజుకు 16 గంటల పని అప్పచెప్పారని, పని చేయడానికి మొండికేయగా, అక్కడున్న చైనీయులు తన పాస్‌పోర్టు గుంజుకున్నారని, చివరకు అక్కడున్న ఆర్మీ వాళ్లకు తాము దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించగా జైలు పాలయ్యానని వాపోయాడు. ఇదే విధమైన మోసంతో సుమారు ఐదు వేల మంది భారతీయులు కాంబోడియాకు వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. మోసగాళ్లు వీరిచే బలవంతంగా చట్టవ్యతిరేక సైబర్ నేరాలు చేయిస్తూ స్వదేశంలోని భారతీయుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.

కాంబోడియా వేదికగా జరుగుతున్న ఈ స్కామ్‌లో బాధితులను బలవంతంగా దింపుతున్నారు. తాము కేంద్ర ప్రభుత్వ అధికారులుగా నటించి వారిచే సైబర్ నేరాలు చేయిస్తున్నారు. మహిళల పేర్లు, నకిలీ ఫోటోలతో తమతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు ఓపెన్ చేయించి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజూ టార్గెట్లు విధించేవారని, అవి నెరవేర్చని వారికి భోజనం కూడా పెట్టేవారు కాదని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌తోపాటు వివిధ డేటింగ్ యాప్‌ల్లో మహిళలవలే తమతో నటింపచేస్తూ భారతీయులను నమ్మిస్తున్నారని, వారి నుంచి క్రిప్టో పెట్టుబడుల పేరిట డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. కాంబోడియాలో ఈ విధంగా దాదాపు 5 వేల మంది భారతీయ నిరుద్యోగులు చిక్కుకున్నారని దర్యాప్తు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదే విధంగా మయన్మార్‌లో సైబర్ క్రైమ్ రాకెట్ సాగుతోంది. బాధితులను సోషల్ మీడియా ద్వారా సంప్రదించి థాయిలాండ్, ఇతర తూర్పు ఆసియా దేశాలకు ఉద్యోగాల పేరిట పంపుతున్నారు. పర్యాటక వీసాలపై ఏజెంట్లు మయన్మార్ సరిహద్దుల వరకు తీసుకెళ్తున్నారు. అక్కడనుంచి పడవల్లో నదులు దాటించి చివరికి సాయుధ తిరుగుబాటు దారుల నియంత్రణలో ఉన్న ప్రాంతాల్లో దింపుతున్నారు.

అక్కడనుంచి బాధితులకు తీరని నరకయాతన సాగుతోంది. పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని బందీలుగా ఉంచుతున్నారు. చెప్పినపని చేయకుంటూ అవయవాలను తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా మయన్మార్ సైబర్ క్రైమ ఇరుక్కున్న 60 మంది భారతీయులను మహారాష్ట్ర పోలీస్ సైబర్ విభాగం రక్షించగలిగింది. ఈ కేసుకు సంబంధించి ఒక విదేశీయుడితో సహా ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసింది. ఇదిలా ఉండగా ఉత్తరాది కేంద్రంగా సైబర్ నేరాలు చేసే సూత్రధారులకు సహాయం చేసే పాత్రధారులు హైదరాబాద్ నగరంలో కూడా ఉంటున్నారు. బోగస్ వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఇవ్వడం ద్వారా సహకరిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్‌హోమ్ అన్న పేరుతో స్కామ్ నడుస్తుండడం ఇటీవలనే బయటపడింది. ఇందులో ప్రధాన పాత్ర వహించిన నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం ద్వారా రోజుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటోందని నమ్మిస్తున్నారు. అంతేకాదు తమ వద్ద కొన్ని స్కీమ్‌లు ఉన్నాయని పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు.

# లోకేశ్ నాయకత్వ పటిమ నిరూపించుకున్నారు..

- ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా
- టీడీపీ భవిష్యత్ సారథి నారా లోకేశ్ అన్నపల్లా శ్రీనివాసరావు
- మహానాడులో పార్టీ పగ్గాలు లోకేశ్‌కు అప్పగించే అంశంపై చర్చకు ఆస్కారం
- లోకేశ్ తన నాయకత్వ సామర్థ్యాన్ని ఇప్పటికే నిరూపించుకున్నారన్న పల్లా
- కడపలో మహానాడు నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్య
- రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి వికేంద్రీకరణపై మహానాడులో కీలక తీర్మానాలు



అమరావతి మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకుడు నారా లోకేశేనని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ పగ్గాలు లోకేశ్‌కు అప్పగించే అంశంపై ఈ మహానాడులో నిర్ణయం తీసుకోవాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. మహానాడులో తొలి ప్రసంగం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

### లోకేష్ నాయకత్వంపై ప్రశంసలు

నారా లోకేశ్ పార్టీని సమర్థవంతంగా నడిపించగలరన్న నమ్మకం తమకుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. "లోకేశ్ బాబు కేవలం చంద్రబాబు నాయుడి అబ్బాయిగానో, ఎన్టీ రామారావు గారి మనవడిగానో కాకుండా, 2019 ఓటమి తర్వాత ప్రజా నాయకుడిగా రూపాంతరం చెందారు. మంగళగిరిలో సాధించిన భారీ మెజారిటీయే ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం" అని పల్లా వివరించారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని అత్యధిక మెజారిటీ సాధించడం లోకేశ్ పరిణతికి నిదర్శనమని కొనియాడారు. పార్టీని నడిపించేందుకు అవసరమైన సమయం కేటాయించడం, నిరంతరం ప్రజలతో మమేకం కావడం, నాయకులతో సంప్రదింపులు జరపడం, కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు చేయడం వంటి లక్షణాలన్నీ లోకేశ్ కు ఉన్నాయని, ఆయన డిజిటలైజేషన్, వికేంద్రీకరణ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహనతో ఉన్నారని పల్లా తెలిపారు.

### కడపలో మహానాడు చారిత్రాత్మకం

కడపలో మహానాడు నిర్వహించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పల్లా శ్రీనివాసరావు అభివర్ణించారు. "మొదట్లో కడపలో మహానాడు నిర్వహణ సాధ్యమవుతుందా, ప్రజలు సహకరిస్తారా, ఇది జగన్ మోహన్ రెడ్డి అడ్డా కదా? అని చాలామంది సందేహాలు వ్యక్తం చేశారు. కానీ, ఇక్కడికి వచ్చిన తర్వాత ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన సహకారం చూసి చాలా ఆనందం వేసింది. వసతి కోసం ప్రజలు తమ ఇళ్లలో కార్యకర్తలకు ఆశ్రయం కల్పిస్తున్నారు" అని పల్లా సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు, మారుతున్న భావజాలానికి అనుగుణంగా పార్టీ చర్చించి, సంస్కరణలు తీసుకురావడానికి ఈ మహానాడు వేదిక అవుతుందని ఆయన అన్నారు.

### మహానాడు అజెండా, భవిష్యత్ ప్రణాళికలు

ఈ మహానాడు కేవలం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే కాదని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అనేక కీలక తీర్మానాలు చేయబోతున్నామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. "రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి వికేంద్రీకరణ, భావి తరాలకు మంచి నాయకులను తయారుచేసే తీర్మానాలు ఈ మహానాడులో ఉంటాయి. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కాలానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. చంద్రబాబు అనుభవం, లోకేశ్ యువ నాయకత్వం పార్టీకి బలం" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ పగ్గాలు అందుకునే స్థాయికి లోకేశ్ ఎదిగారని, ఇది చారిత్రాత్మక నిర్ణయంగా భావించవచ్చని పల్లా శ్రీనివాసరావు టీవీ9తో మాట్లాడుతూ తన అభిప్రాయాలను పంచుకున్నారు.




## నా తెలుగు కుటుంబం పేరుతో శాసనాలు తీసుకొచ్చాం

అన్నారు. దీనికోసం ఆరు ధర్మసూత్రాలను తాను ప్రతిపాదిస్తున్నానని పేర్కొన్నారు. "అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది. ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... ప్రజలకు, పార్టీకి, కార్యకర్తలకు మంచి భవిష్యత్తును అందించే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలు రూపొందించాల్సిన సమయం వచ్చింది" అని లోకేశ్ తెలిపారు. దీనికోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నానని చెప్పారు.

**లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు:**

1) తెలుగుజాతి విశ్వఖ్యాతి: దేశం దేశంలో తెలుగుదేశం వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్ ను బర్త్ రఫ్ చేస్తే డిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది మన చంద్రన్న. అన్నిరంగాల్లో మన తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి. 2) యువగళం: తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. 3) స్త్రీ శక్తి: అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేశారు. రానున్నరోజుల్లో మహిళలను మరింత బలోపతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. గాజులు తొడ్డుకున్నావా, చీరకట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడవొద్దు లాంటి పదాలు మనం మానేయాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళ్లు మొక్కుతానని చెప్పాను. 4) పేదల సేవలో %-% సోషల్ రీఇంజనీరింగ్: పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్ 5 రెట్లు పెంచి 200 నుంచి 1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2వేలు చేసింది మన చంద్రబాబు గారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5) అన్నదాతకు అండగా: రైతు లేకపోతే సమాజమే లేదు. ఈ సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం. బంగారం లాంటి భూములు మన రాష్ట్రంలో ఉన్నాయి. చేయూతనందిస్తే మన రైతులు బంగారం పండిస్తారు. అందుకే అన్నదాతకు అండగా అనే విధానాన్ని అమలుచేయాలి. 6) కార్యకర్తే అధినేత: ఒక అంజిరెడ్డి తాత, ఒక మంజుల, ఒక తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో అంజిరెడ్డి తాత తొడగొట్టి మీసాలు మెలేసి నామినేషన్ వేసి చూపించారు. ప్రత్యర్థుల దాడిలో రక్తం కారుతున్న భయపడకుండా బూత్ లో నిలబడింది మన అక్క మంజుల. తోట చంద్రయ్య గురించి ఎంత చెప్పినా తక్కువ. నడివీధిలో కత్తి గొంతుపై పెట్టి ఒక్కసారి వారి నాయకుడికి జై చెప్పమంటే... జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు కోల్పోయాడు చంద్రయ్య. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే మన బలం, బలగం. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటిమంది కుటుంబసభ్యులు మనకి ఉన్నారు. కార్యకర్తలను ఆదుకోవడానికి, వారు సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

## సినిమా హాళ్ల నిర్వహణ.. పకడ్బందీగా ఉండాలి

ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు – సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రివర్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమా హాళ్ల నిర్వహణ విషయం కావచ్చు... ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు.

### ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్ లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

లి సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై...

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు.

## వల్లభనేని వంశీకి హైకోర్టులో నిరాశ..

తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసి, వైద్య చికిత్స పొందేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై కూడా హైకోర్టు వెకేషన్ బెంచ్ ఇదే వైఖరిని అవలంబించింది. ఈ మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను కూడా గురువారమే విచారిస్తామని పేర్కొంది. మరోవైపు, నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసులో వల్లభనేని వంశీని రెండోసారి తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పోలీసులు నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కస్టడీ పిటిషన్‌పై విచారణను నూజివీడు కోర్టు రేపటికి వాయిదా వేసింది.

# కార్యకర్తల పోరాటంతోనే టిడిపికి అధికారం..



(మొదటి పేజీ నుంచి తరువాయి)

అలాగే ఎంతో మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని వివరించారు. కార్యకర్తల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. పార్టీ కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వమని ఈ సందర్భంగా ఆయన కేడర్‌కు భరోసా ఇచ్చారు.

కడప మహానగరం వేదికగా 44వ మహానాడు ను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. ముందుగా టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, తొలిసారి దేవుని గడప కడపలో మహానాడు నిర్వహిస్తున్నామని ఈ సారి మహానాడు చరిత్ర సృష్టించబోతోందని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకుగానూ 7 చోట్ల తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు. ఈసారి మరింత కష్టపడి మొత్తం 10 స్థానాలు గెలవాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు.

## పాదయాత్ర నుంచి యవగళం వరకు..

తన పాదయాత్ర నుంచి లోకేష్ యువగళం వరకు.. కార్యకర్తల్లో అదే స్ఫూర్తి, అదే పోరాట పటిమ ఉందన్నారు. జెండా మోస్తున్న కార్యకర్తలే.. టీడీపీ బలమని ఆయన అభివర్ణించారు. తెలుగు జాతి అభివృద్ధి కోసమే టీడీపీ పని చేస్తుందని స్పష్టం చేశారు. పటేల్ %-% పట్వారీ వ్యవస్థ రద్దు, బీసీలకు రాజ్యాధికారం తదితర అంశాలు తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమైనాయని వివరించారు. అలాగే రూ.2 కిలో బియ్యం, సబ్సిడీ కరెంట్ కూడా ఈ పార్టీనే తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలు, వర్గాల అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

గతంలో విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పాలన అంటే వేధింపులే అన్నట్లుగా గతంలోని పాలకులు వ్యవహరించారన్నారు. తెలుగుదేశంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. బీసీలను అధికారంలో భాగస్వాములం చేశామన్నారు. అవినీతి రహిత పాలనను అందిస్తున్నామని చెప్పారు. ఇక ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడ్డామని స్పష్టం చేశారు. జవాబుదారీ వ్యవస్థను దేశానికే పరిచయం చేశామన్నారు. భావితరాల భవిష్యత్ కోసం కార్యక్రమాలు రూపకల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రం ఫస్ట్ అనేదే టీడీపీ నినాదమని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల కష్టానికి గౌరవం, గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా పార్టీ ప్రస్థానం సాగుతోందని తెలిపారు. సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధికి టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని ఆయన స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని చెప్పారు. ఇక 2047 నాటికి జీరో పావర్టీ సాధిస్తామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గిస్తామన్నారు. అందరూ ఆరోగ్యం, ఆనందంగా ఉండాలన్నదే తమ విధానమని తెలిపారు. రాజకీయాల్లో విలువలు పెంచిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీగా పుట్టి.. జాతీయ స్థాయిలో ఎదిగామన్నారు. పార్టీ పనైపోయిందన్న వారి పనే అయిపోయిందన్నారు. ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను ఎదుర్కున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నీతి, నిజాయితీకి టీడీపీ బ్రాండ్ అని ఆయన అభివర్ణించారు. ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని నిలబెడుతున్నామన్నారు. 2024లో ఏపీ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చాయని తెలిపారు. కూటమి పాలనతో ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. 2024 ఎన్నికల ఫలితాలతో ప్రజల్లో ఆశలు చిగురించాయని చెప్పారు. ఇక వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ తమ విధానమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నేరస్తులకు చోటు లేదన్నారు. ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామని హెచ్చరించారు. తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని స్పష్టం చేశారు. నేరస్తులు ఎక్కడున్నా వారిని వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీ లేని పోరాటం చేశామని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతిపరులను తరిమేశారని తెలిపారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యతను మనకు ప్రజలు అప్పగించారన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఏడాదిలో మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ చేపడతామన్నారు. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో కలిపి 3 విడతల్లో రూ.20 వేలు అందేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి ఆయన సూచించారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్ల అవసరం లేదని.. వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రాజెక్టులు ప్రారంభించి.. పూర్తి చేసిన పార్టీ టీడీపీని గుర్తు చేశారు. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్‌ను రాష్ట్రానికి తీసుకు వచ్చామని వివరించారు. గత ఐదేళ్లలో ఒక్క పైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదని మండిపడ్డారు. ఈ ఏడాదే హంద్రీనీవా పనులు పూర్తి చేసి.. నీళ్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమ రైతులను బలోపేతం చేసేలా.. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతి ముందు ఉండాలంటే.. టీడీపీ ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చంద్రబాబు ..

కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు ఘనంగా ప్రారంభమైంది. ఈరోజు మహానాడు ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మంత్రులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేస్తూ సీఎం మహానాడు వేదిక వద్దకు చేరుకున్నారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. ఆపై పార్టీ జెండాను ఆవిష్కరించారు. తరువాత మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మహానాడు వేడుక లాంఛనంగా ప్రారంభమైంది.

### పేరు నమోదు చేయించుకున్న చంద్రబాబు

అంతకుముందు మహానాడు ప్రాంగణానికి చేరుకున్న వెంటనే.. చిత్తూరు పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రంలో అధినేత చంద్రబాబు పేరు నమోదు చేసుకున్నారు. ఆపై మహానాడు ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మహానాడు వేడుకలో ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీడీ జనార్ధన్, శ్రీపతి సతీష్ ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. మహానాడులో తొలిసారిగా డిజిటల్ ఫార్మాట్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నారా నందమూరి కుటుంబాలకు సంబంధించిన విశేషాలను తెలియజేసే విధంగా ఫోటోలను ప్రదర్శించారు. అలాగే యువగళం పాదయాత్ర విశేషాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

### రక్తదాన శిబిరం

ఈ ఫోటో ప్రదర్శన ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్‌కు సంబంధించిన జీవిత చరిత్ర విశేషాల పుస్తకాలతో పాటు ఎన్టీఆర్ అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనల పుస్తకాలను కూడా ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలను సీఎం ప్రారంభించారు. రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి రక్తదానం చేసి చంద్రబాబు నుంచి తొలి సర్టిఫికెట్‌ను పొందారు. రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.











# సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఎన్టీఆర్

కడప మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఈ నెల 28న స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినంను ప్రపంచవ్యాప్తంగా ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం స్పందించిన ఆయన మాట్లాడారు.**

నందమూరి తారక రామారావు మాదిరిగా నటుడు దేశంలో లేరని అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సినిమాలు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. ఈ తరం వారు ఆయన్ను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మూడు పాత్రల్లో దాన వీర శూరకర్ణ ఒకేసారి నటించి అబ్బురపరిచిన మహానటుడు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందనే కారణంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఎండల్లో తిరిగి ప్రజలను కలసి అఖండ విజయాన్ని సాధించారని చెప్పారు. ఆరంభంలో ఆయన పాలనపై విమర్శలు వచ్చినా, ప్రజల హితమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ రూ.2 కిలో బియ్యం పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి రామారావు అన్నారు. తండ్రి ఆస్తిలో మహిళలకు సమాన వాటా కల్పించిన మహెూన్నత నాయకుడు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారని, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇచ్చి, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మార్గదర్శిగా నిలిచారని, వృద్ధులకు పింఛను పథకం, రైతుల వడ్డీ మాఫీ పథకాలు అమలు చేసి ఆదరించారని అన్నారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని, కూడు - గుడ్డ - నీడ కల్పించడమే తన పార్టీ నినాదమని అందుకే పార్టీ జెండా పై అజెండా అని స్పష్టం చేశారు. కార్మికులు, రైతుల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది మహానాడుకు స్పీకర్‌గా పాల్గొనలేని స్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. రాబోయే తరం తెలుగుదేశం పార్టీని మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.




# టిడిపి ఆదాయ లెక్కలు ఇవే...

కడప మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడప %-% గత ఆర్థిక సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి సభ్యత్వం రూపంలో రూ.123.73 కోట్లు వచ్చాయని టీడీపీ కోశాధికారి మెంటె పార్థసారథి పేర్కొన్నారు. ఈ మేరకు మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ.. మహానాడుకు విచ్చేసిన టీడీపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీడీపీ వార్షిక ఆర్థిక నివేదక వివరాలను సంక్షిప్తంగా వెల్లడించారు.

## పార్టీకి వచ్చిన ఆదాయం..

సభ్యత్వ రుసుముల ద్వారా రూ. 123.19 కోట్లు,
విరాళాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 82.5 కోట్లు
వడ్డీపై ఆదాయం 23.5 కోట్లు
అద్దె రూపంలో 2 లక్షలు
మొత్తంగా రాబడి రూ.228.30 కోట్లు

## ఖర్చులు..

ప్రచారం కోసం వెచ్చించిన మొత్తం రూ. 31.73 కోట్లు
ఆఫీసు అద్దె చెల్లింపు 14 లక్షలు
ఆఫీసు ఖర్చులు 7.99 కోట్లు
తరుగుదల 4.39 కోట్లు
ఉద్యోగుల జీతాలు రూ.71 లక్షలు
కార్యకర్తల సంక్షేమ బీమా రూ.15.84 కోట్లు
ఇతర ఖర్చులు 53 లక్షలు
2025 వార్షిక సంవత్సరం కార్యకర్తల సంక్షేమానికి బీమా చెల్లింపు రూ. 48.9 కోట్లు
మొత్తం ఖర్చు రూ. 61.33 కోట్లు
మిగిలిన సొమ్ము రూ. 166.98 కోట్లు
31.03.2025 కు పార్టీ జనరల్ ఫండ్ విలువ రూ. 469.42 కోట్లు

4




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

బుధవారం 28 మే 2025

# ఈనెల 31న కోనసీమలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

## - ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల్లో చురుగ్గా ఏర్పాట్లు- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం, మే 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 31వ తేదీ శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల్లో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ లో ఆయన ముఖ్యమంత్రి పర్యటన బృంద సభ్యులు, జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ముఖ్యమంత్రి చెయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.9.88 కోట్లతో చేపట్టిన చెరువు పూడికతీత పనులు పరిశీలిస్తారని, అనంతరం స్థానికంగా ఉపాధి కూలీల్లో పింఛన్ లబ్ధి దారులకు ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజా వేదిక వద్ద ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన ( పి 4) పథక బంగారు కుటుంబం లబ్ధిదారులు, మార్గదర్శకులతో ముఖ్యమంత్రి ముచ్చటించి జిల్లాలో పి 4 పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని చెప్పారు. చివర్లో వేదిక వద్దే పార్టీ ప్రతినిధులతో సమావేశం అవుతారన్నారు. తొలుత ముఖ్యమంత్రి హెలిప్యాడ్ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులను కలుసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని, సీఎంఓ కార్యాలయ ప్రతినిధులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారని వీరి పర్యటన అనంతరం పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పథక సంచాలకులు ఎస్. మధుసూదన్, ఆర్డీవోలు పి.శ్రీకర్, కే.మాధవి, డి.ఎల్.డి.వో రాజేశ్వరరావు, సీఎంఓ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులకు ఇన్సురెన్స్ తో పాటు రాష్ట్రాభివృద్ధి ధ్యేయం

## -జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ

**వి.ఆర్.పురం, మే27 (తెలుగు రాష్ట్రం విలేకరి):**



జన సైనికులకు ఇన్సూరెన్సుతో పాటు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా మండల పరిధిలోని జీడిగుప్ప పంచాయితీ లో గల జీడిగుప్పకాలనీలో క్రియాశీలక సభ్యత్వంకిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మూలకాల సాయికృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వం కార్డు, ఇన్సూరెన్స్ ఐ.డి,పేపర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి కొణిదలపవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడుస్తున్నందుకు ప్రతీజన సైనికుడు, వీరమహిళ గర్వపడాలని, ఎలాగైతే ఆలోచనతో మనజనసైనికులకు, నాయకులకు ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ భద్రత కల్పించారో అదే విధానంగా రాష్ట్రాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ప్రజా సమస్యల తీరుస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, ఇది రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యయంగా ఆయన చెప్పారు. సంవత్సర కాలం కాకుండానే పవన్ కళ్యాణ్ సత్తా ఏంటో రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశానికి తెలిసిందని, అభివృద్ధిలో 22వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను రెండవ స్థానానికి తీసుకొచ్చిన ఘనత కొణిదెల పవన్ కళ్యాణ్ దేనని గుర్తు చేశారు. అలా ఆయన తీసుకున్న అన్ని శాఖల్లోనూ తన మార్కును చూపిస్తూ, అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. గిరిజనులు, గిరిజనేతర పేదలు పవన్ కళ్యాణ్ ని దేవుడిలా కొలుస్తున్నారని ఆయనఅన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచిఅనుబంధాన్ని ఏర్పరచుకొని రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే అద్భుతమైన రీతిలో రాజధాని నిర్మాణం, ప్రైవేట్ కంపెనీల ఏర్పాటు, ఉపాధి అవకాశాలు భవిష్యత్, కార్యాచరణతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, మండల సహాయ కార్యదర్శి కొత్తూరి శేషు, మండలయూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, ముంజపు సాయిరాం, కనుగుల నరేష్, నూప మహేష్, నాయకులు అందెల కృష్ణారెడ్డి, కనుగుల సత్యనారాయణ రెడ్డి, కల్లమిల్లి నాగరాజు, కనుగుల సుధాకర్ రెడ్డి, అందెల శ్రీరామ్ మూర్తి, కనుగుల వెంకట్ రెడ్డి, గొల్ల గోపాల్ రెడ్డి, నూపా చింటు, పండా మురళి, నూపా రామ్ చరణ్ తేజ్ తదితరుల పాల్గొన్నారు.

# గోవులను రక్షించడం ప్రేమించడం మానవుని నైతిక బాధ్యత

## - 200 నీటి తొట్టెలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం మే 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



గోవులను రక్షించడం ప్రేమించడం మానవుని నైతిక బాధ్యత అని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నాచువారి సెంటర్ లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గో సంరక్షణ అధ్యక్షులు సుంకర దాసు ఆధ్వర్యంలో మంగళవారం 200 నీటి తొట్టెలను ఉచితంగా ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. రోడ్లమీద తిరిగే ముగజీవుల కొరకు నీటి తొట్టెల పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. హిందూ సనాతన ధర్మంలో గోవులకు ప్రత్యేక స్థానం ఉందని, గోవుల తోపాటు మూగజీవాలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విశేషమని, ప్రజలు మన వంతుగా ఈ తొట్టెలలో నీటి నిల్వలు చేయాలని పిలుపునిచ్చారు. సుంకర దాసు మాట్లాడుతూ పట్టణంలో జంతు ప్రేమికులకు ఈ తోట్టెలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డా ఎం గోవిందబాబు, కాగిత వెంకటరమణ, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చెరుకువాడ రంగసాయి, అల్లు శ్రీనివాస్, నల్లం చిట్టిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, మెంటే అమ్ములు, నరహరిశెట్టి రూపవాణి, నాచు శ్రీవల్లి, పి సుభద్రాదేవి, అశోక్ యాదవ్, మణి వెలమ, కళ్యాణ్ డిన్ను, రేవంత్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.


# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

**రావులపాలెం, మే 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



సైబర్ నేరాలపై మహిళలు అవగాహన కలిగి ఉంటే జాగ్రత్తలు తీసుకోవడం చాలా సులభమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగసత్యవేణి అన్నారు. మంగళవారం మండల పరిధి పొడగట్లపల్లి అంగన్వాడీలో కిషోరి వికాసం లో భాగంగా సైబర్ నేరాలు,ఆన్లైన్ భద్రత వివిధ సమస్యలు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగ సత్యవేణి పాల్గొన్నారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ బలహీనతలు ఆసరాగా చేసుకొని ఇటీవల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఓటిపి నెంబరు తెలుసుకొని బ్యాంకు ఖాతాలో నగదు ఖాళీ చేస్తున్నారన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షల్లో నగదు ఆఫర్ చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరాలు రోజు రోజు కీ పెరిగి పోతున్నాయని వాటిపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉంటే సైబర్ నేరాలు అధిగమించవచ్చున్నారు. మహిళలకు ఉన్న చట్టాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని అప్ డేటెడ్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు,ఆశాలు,అధికసంఖ్యలో మహిళలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# ర్యాలి దేవస్థానం అన్నదాన పధకానికి రూ.10,116 విరాళం




**ఆత్రేయపురం,మే 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవస్వామి దేవస్థానంలో నిర్వహించే అన్నదాన పథకానికి మంగళవారం విశాఖపట్నం జిల్లా జోగవానిపాలెంకు చెందిన పలపాల గంగాధరరావు, అన్నపూర్ణ దంపతులు రూ.10,116 విరాళంగా అందజేసారు. దర్శనం అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకట రమణమూర్తి, సిబ్బంది, అర్చకులతో వారికి ఆశీర్వచనం చేయించి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# ఆత్రేయపురంలో యోగా అభ్యసకులకు శిక్షణ

**ఆత్రేయపురం, మే 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**



ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మంగళవారం యోగా అభ్యసకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, పిడి పి.శ్రీనివాస్, పి.ఇ.టి పి.శోభారాణి ఆధ్వర్యంలో యోగా అభ్యసకులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు.చంద్రశేఖర్, పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ జాతీయ భద్రతలో ఒక నిర్ణయాత్మక క్షణం

**భీమవరం మే 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆపరేషన్ సిందూర్ జాతీయ భద్రతలో ఒక నిర్ణయాత్మక క్షణమని కేంద్ర హెూంమంత్రి సహకార మంత్రి అమిత్ షా అన్నారు. 18వ బిఎస్ఎఫ్ ఇన్వెస్టిచర్ వేడుక ప్రతిష్టాత్మక రుస్తంజీ స్మారక ఉపన్యాసానికి అమిత్ షా హాజరయ్యాయి. ఇకపై కేవలం స్పందించడం లేదని, ప్రతీకారం తీర్చుకుంటుందని నిస్సందేహంగా స్పష్టం చేశారు. మే 8న ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని శత్రు భూభాగం లోపల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసిందన్నారు. ఇది ప్రధాని మోడీ అచంచలమైన రాజకీయ సంకల్పం భారతదేశ నిఘా యంత్రాంగం మన సాయుధ దళాల ప్రాణాంతక బలానికి శక్తివంతమైన ప్రదర్శన అని అన్నారు. సాహసోపేతమైన చర్యలో మన దళాలు 100 కిమీ లోపలికి చొచ్చుకుపోయి పాకిస్తాన్ కు అద్దం పట్టాయన్నారు. బిఎస్ఎఫ్ కార్యక్రమం కేవలం సైనిక వేడుక కాదని, ఇది భారతదేశ అభివృద్ధి చెందుతున్న భద్రతా తత్వానికి ప్రతిబింబమని అన్నారు.

# చొప్పెల్ల గ్రామదేవత ఆలయ పునఃనిర్మాణం

## -రూ.కోటి 25 లక్షల అంచనా వ్యయం -ఈనెల 31న విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం







**ఆలమూరు,మే 27(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

ఇటుకల తయారీ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామదేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగింది. శతాబ్దాల నాటి ఆలయం శిధిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు.రూ. కోటి 25 లక్షల అంచనా వ్యయంతో ఈ ఆలయాన్ని రూపొందించారు. సుమారు కోటి రూపాయలు వరకు ఇప్పటికి ఖర్చు పెట్టారు. ఎత్తైన ప్రాంతంలో అద్భుతమైన ఆలయాన్ని తీర్చిదిద్దారు. కపిలేశ్వర మండలం అంగర గ్రామానికి చెందిన శిల్పి పెద్దింశెట్టి వీరబాబు బృందం నెలలు తరబడి ఎన్నో అద్భుత కళాఖండాలతో తీర్చిదిద్దారు. ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా ఈ ఆలయ నిర్మాణంలో శిల్పి తన కళా నైపుణ్యాన్ని అణువణువు ప్రదర్శించారు.ఎన్నో కళాఖండాలు అబ్బురపరుస్తున్నాయి. గ్రామ ప్రధాన కూడలిలో ఉండే ఈ ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. సాధారణంగా గ్రామ దేవత ఆలయాలు గ్రామ శివారులో కనిపిస్తుంటాయి.అయితే ఈ గ్రామ విస్తరించినందు వల్లో ఏమో కానీ ఇప్పుడు గ్రామ ప్రధాన జంక్షన్ లో ద్వేదీపమానంగా ఈ ఆలయం భక్తులకు దర్శనమిస్తుంది. అనతి కాలంలోనే చొప్పెల్ల గ్రామం ఆధునికత సంతరించుకుంది. తాటాకు, పెంకుటిల్లు మాయమవుతూ అధునాతన భవంతులు వెలుస్తున్నాయి. అలాగే విశాలమైన రోడ్లు ఏర్పడ్డాయి. అందుకు దీటుగా ఈ ఆలయాన్ని భక్తుల ఆర్థిక సహకారంతో అద్భుతంగా నిర్మించి ఆ గ్రామ దేవత కృపకు పాత్రులయ్యారని చెప్పవచ్చు. ఈనెల 31న ఆలయ పునఃప్రారంభం సందర్భంగా గ్రామం అంతా విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు.ఆ గ్రామంలో వేదమంత్రాలు మారుమ్రోగుతున్నాయి. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కోసం సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహెూత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఈనెల 31 తో ముగుస్తాయి. ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాల కోసం విశిష్ట పూజాదికాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం అదే రోజు భారీ అన్న సమారాధన నిర్వహిస్తారు. అలాగే ఆరోజు రాత్రి రంగరంగ వైభవంగా జాతర నిర్వహణకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ వారు తెలుపారు.ఇదిలా ఉండగా ఈ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు సందర్భంగా ఆ గ్రామానికి చెందిన ఇరవై మంది భక్తులు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మాలలు ధరించి దీక్ష తో ఈ వేడుకలు చేపడుతుండటం విశేషం.

తెలుగురాష్ట్రం దినపత్రిక



## ఉల్లాసంగా.. ఉత్సాహంగా

# ప్రారంభమైన పసుపు పండుగ



# ఐపీఎల్ చరిత్రలో ఒకే ఒక్కడు

## ధోని, రోహిత్, కోహ్లీ.. ఎవరికీ సాధ్యం కానీ రికార్డు సాధించిన శ్రేయస్ అయ్యర్!

**శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ చరిత్రలో అసాధారణ విజయం సాధించాడు. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ, మూడు జట్లను కూడా ప్లే ఆఫ్స్‌కు, క్వాలిఫైయర్ 1కు నడిపించాడు. ఇది 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మరెవరూ సాధించని అద్భుతమైన ఘనత.**



ఐపీఎల్ చరిత్రలో మరే ప్లేయర్‌కు ఇప్పటి వరకు సాధ్యం కానీ రికార్డును శ్రేయస్ అయ్యర్ సాధించాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా అయ్యర్ కొత్త చరిత్ర లిఖించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మూడు జట్లను ప్లే ఆఫ్స్‌కు చేర్చడమే కాకుండా.. క్వాలిఫయర్-1కు తీసుకెళ్లిన కెప్టెన్ అయ్యర్ తప్పితే మరొకరు లేదు. 2020లో కెప్టెన్‌గా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లి, క్వాలిఫైయర్ 1 ఆడించాడు. అలాగే 2024లో కోల్‌కత్తా నైట్ రైడర్స్ కూడా అతని కెప్టెన్సీలో క్వాలిఫైయర్ 1తో పాటు ఫైనల్ కూడా ఆడింది. తాజాగా ఇప్పుడు ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో 19 పాయింట్లను ఖాతాలో వేసుకున్న పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్, ఇప్పుడు పంజాబ్‌ను కెప్టెన్‌గా అయ్యర్ క్వాలిఫైయర్ 1కు తీసుకెళ్లాడు. ఇది సాధారణ ఘనత కాదు. ఎంతో మంది కెప్టెన్లకు కూడా ఇది సాధ్యం కాలేదు. ఐపీఎల్‌లో ధోని రెండు టీమ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ, ఒక్క చెన్నై సూపర్ కింగ్స్‌లోనే సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా ఉన్నాడు. కోహ్లీ, రోహిత్ ఒక్కో టీమ్‌కు మాత్రమే కెప్టెన్లు వ్యవహరించారు. కానీ, అయ్యర్ మాత్రం తాను కెప్టెన్‌గా వ్యవహరించి మూడు జట్లను ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. క్వాలిఫైయర్ 1 ఆడించాడు. ఒక కప్పు కూడా గెలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మరే కెప్టెన్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 184 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57 పరుగులు చేసి రాణించాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైశాఖ్ రెండేసి వికెట్లు తీయగా.. హర్‌ప్రీత్ బ్రార్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి ఈజీగా మ్యాచ్ గెలిచింది. ప్రియాన్ష్ ఆర్య 35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62, జోష్ ఇంగ్లీస్ 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73 పరుగులు చేసి మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశారు.

# మ్యాచ్ మధ్యలో అయ్యర్‌తో అంబానీ డీలింగ్!

## సోషల్ మీడియాను దున్నేస్తున్న మీమ్స్

**పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడంతో పాటు, ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశ్ అంబానీ, శ్రేయాస్ అయ్యర్ మధ్య జరిగిన సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ సంఘటన మ్యాచ్ మధ్యలో జరిగి, అంబానీ అయ్యర్‌తో ఏదో మాట్లాడుతున్నట్లు ఫోటోలు వైరల్ అయ్యాయి. పంజాబ్ విజయంతో ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. అయ్యర్‌ను ముంబై టీమ్‌లోకి తీసుకునే ప్రయత్నం అని నెటిజన్లు ఊహిస్తున్నారు.**




11 సంవత్సరాల తర్వాత తొలిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడమే కాకుండా టాప్-టూలో లీగ్ మ్యాచ్‌లు ఫినిష్ చేసింది. సోమవారం ప్రియాంష్ ఆర్య, జోష్ ఇంగ్లిస్ అద్భుతంగా రాణించడంతో ముంబై ఇండియన్స్‌ను పంజాబ్ ఏడు వికెట్ల తేడాతో ఓడించి క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. కాగా, ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఒక సంఘటన సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. జైపూర్‌లోని సవాయి మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ ప్రారంభ ఇన్నింగ్స్ మధ్యలో ముంబై యజమాని ఆకాష్ అంబానీ పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించాడు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటన మొదటి ఇన్నింగ్స్ 18వ ఓవర్లో జరిగింది.

ఆకాష్ అంబానీ ఏదో చెబుతుంటే.. అది వినేందుకు అయ్యర్ అతని వైపు వంగి ఉన్నట్లు ఫోటోలో చూడొచ్చు. అయితే వారిద్దరూ ఏం మాట్లాడుకున్నారనే తెలియనప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోల గురించి ఫన్నీ ఫన్నీ టెక్ట్స్ పెడుతున్నారు నెటిజన్లు. అయ్యర్‌ను కొనేందుకు, పంజాబ్ నుంచి ముంబై ఇండియన్స్ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆకాశ్ అంబానీ ప్రయత్నిస్తున్నట్లు అందులో చూడొచ్చు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముంబైపై విజయంతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 185 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు పవర్‌ప్లేలో అంత మంచి స్టార్ట్ లభించలేదు.

కానీ ఇంగ్లిస్ (42 బంతుల్లో 73), ఆర్య (35 బంతుల్లో 62) కేవలం 59 బంతుల్లో 109 పరుగుల భాగస్వామ్యం అందించారు. ఆ కీలక పార్ట్నర్‌షిప్ పంజాబ్ తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను చేరుకునేందుకు దోహదపడింది. 2014 తర్వాత తొలిసారి ప్లేఆఫ్స్‌కు చేరిన పంజాబ్ కింగ్స్, మే 29న జరగనున్న క్వాలిఫయర్ 1 కోసం ముల్లన్‌పూర్‌లోని తమ సొంత మైదానంలో ఆడనుంది. ముంబై కూడా చండీగఢ్‌లో మే 30న ఎలిమినేటర్ ఆడనుంది. మంగళవారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌తో పంజాబ్‌తో క్వాలిఫైయర్ 1, ముంబై ఇండియన్స్‌తో ఎలిమినేటర్ ఎవరు ఆడతారో తేలిపోనుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ తెలిస్తే.. క్వాలిఫైయర్ 1 ఆడుతుంది. ఓడితే ఎలిమినేటర్ ఆడునుంది.

# మరోసారి వైభవ్ దుమ్ములేపుడు.!

## ఈసారి ఇంగ్లాండ్‌లో ఒక్కో మ్యాచ్‌కు శాలరీ ఎంతంటే



**ఐపీఎల్ 2025లో రాజస్తాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. అతి తక్కువ బంతుల్లోనే సెంచరీ చేసి దుమ్ములేపాడు. ఇక ఆ తర్వాత అండర్ 19 జట్టులో చోటు సంపాదించుకుని అందరిని ఆశ్చర్యపరిచాడు. ఇక ఇప్పుడు అతడు ప్రతీ మ్యాచ్‌కు..**

2025లో లీగ్ స్టేజిలోనే రాజస్థాన్ రాయల్స్ ఇంటికి చేరింది. అయితే 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ మాత్రం క్రికెట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో అతడు ఇంగ్లాండ్‌లో వన్డేలు ఆడేందుకు భారత అండర్ 19 జట్టుకు ఎంపికయ్యాడు. జూన్ 24 నుంచి అండర్ 19 జట్టు ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమవుతుంది. ఇందులో 5 యూత్ వన్డేలు, 2 మల్టీ-డే క్రికెట్ మ్యాచ్‌లు ఆడనుంది. ఇక ఈ మ్యాచ్‌లకు వైభవ్ సూర్యవంశీకి ఎంత శాలరీ లభిస్తుందో ఇప్పుడు తెలుసుకుందామా..

2025లో వైభవ్ సూర్యవంశీ ఒక మ్యాచ్ ఆడినందుకు రూ. 7.5 లక్షలు శాలరీ తీసుకున్నాడు. ఇక ఇప్పుడు అండర్-19 మ్యాచ్‌లకు బీసీసీఐ నుంచి ఎంత పొందుతాడంటే..! వైభవ్ సూర్యవంశీ ఇండియా-ఏ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకుంటే.. ప్రతి మ్యాచ్ ఆడినందుకు అతడికి రూ. 20 వేలు లభిస్తుంది. రిజర్వ్ ఆటగాళ్లలో ఉంటే ప్రతి మ్యాచ్‌కు రూ. 10 వేలు పొందుతాడు.

### భారత U19 జట్టు షెడ్యూల్..

భారత అండర్-19 జట్టు పర్యటన జూన్ 24 నుంచి ప్రారంభమై జూలై 23 వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల వార్మప్ మ్యాచ్ ఆడటమే కాకుండా, భారత అండర్-19 జట్టు 5 యూత్ వన్డేలు, 2 మల్టీ-డే మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడునుంది. టూర్ షెడ్యూల్ విషయానికొస్తే.. జూన్ 24న 50 ఓవర్ల వార్మప్ మ్యాచ్ ఉంటుంది. జూన్ 27 నుంచి జూలై 7 మధ్య 5 వన్డేలు జరుగుతాయి. మొదటి మల్టీ-డే మ్యాచ్ జూలై 12 నుంచి 15 వరకు.. రెండో 2 మల్టీ-డే మ్యాచ్ జూలై 20 నుంచి 23 వరకు ఉంటుంది.

# చిన్ననాటి కల నెరవేరింది!

## టెస్ట్ కెప్టెన్ ఎంపికపై గిల్ ఫస్ట్ రియాక్షన్!

భారత క్రికెట్ జట్టు టెస్ట్ ఫార్మాట్‌కు ఓ కీలక మలుపు తిన్నట్లు కనిపిస్తోంది. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం, అతని స్థానాన్ని భర్తీ చేసే నాయకుడిగా యువ ఆటగాడు శుభ్‌మాన్ గిల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి నూతన టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించింది. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడమే కాదు, అతనికి రిషబ్ పంత్‌ను డిప్యూటీగా నియమించారు. ఈ సందర్భంగా శుభ్‌మాన్ గిల్ తన తొలి స్పందనను తెలియజేస్తూ, చిన్నతనంలో తనకు ఉండే కల నెరవేరిందని హర్షాతిరేకంతో తెలిపాడు. “చిన్న పిల్లవాడిగా నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, ఒక రోజు భారతదేశానికి టెస్ట్ కెప్టెన్ అవ్వాలని కలగన్నాను. ఆ కల నెరవేరడం నాకు గొప్ప గౌరవం. ఇది ఒక పెద్ద బాధ్యత,” అని గిల్ %దీజజ×% విడుదల చేసిన వీడియోలో ఉద్వేగభరితంగా చెప్పాడు.

గత రెండు సంవత్సరాల్లో గిల్ ఆటతీరు గణనీయంగా మెరుగుపడినప్పటికీ, ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై %దీజజ×% చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, “మేము గత సంవత్సరం నాటి నుంచే గిల్ ఆటను పరిశీలిస్తున్నాం. డ్రెస్సింగ్ రూమ్ నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో పాటు అతని ప్రవర్తన, వ్యూహాత్మకత ఇవన్నీ కలిపి అతన్ని నాయకత్వానికి సరైన ఎంపికగా నిలబెట్టాయి. అతను చిన్న వయస్సులోనే అభివృద్ధి చెందాడు. కెప్టెన్‌గా ఒక లేదా రెండు టూర్ల కోసమే కాదు, దీర్ఘకాలికంగా మద్దతివ్వడానికి ఇది సరైన సమయం” అని తెలిపారు.



గిల్ గతంలోనూ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. 2024లో జింబాబ్వేలో టీ20 సిరీస్‌ను 4-1తో గెలిపించాడు. అంతేగాక, దుబాయ్‌లో 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన భారత జట్టులో వైట్-బాల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ అనుభవం అతనికి టెస్ట్ కెప్టెన్‌గా మారడంలో ఉపయోగపడుతుందని సెలక్షన్ కమిటీ భావిస్తోంది. గిల్ ఇప్పటివరకు 32 టెస్టులు ఆడి, 35.1 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఐదు సెంచరీలు, ఏడు అర్ధ సెంచరీలతో పాటు, అతను ఓపెనర్‌గా, నంబర్ 3 స్థానంలో తనను నిరూపించుకున్నాడు.

# చెప్పి మరీ కొట్టిన పంజాబ్ కింగ్స్!

## వైరల్ అవుతున్న శశాంక్ సింగ్ వీడియో

**ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానాన్ని సాధించింది. శశాంక్ సింగ్, టోర్నమెంట్ ప్రారంభంలోనే పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్ లు పూర్తి చేసే సరికి టాప్‌లో ఉంటుందని ధీమాగా చెప్పాడు. అతని ధైర్యమైన ఊహాగానం ఇప్పుడు వైరల్‌గా మారింది.**

ఐపీఎల్ 2025లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకొని.. క్వాలిఫైయర్ 1 ఆడేందుకు రెడీ అయిపోయింది. వారితో క్వాలిఫైయర్ 1లో పోటీ పడే టీమ్ గుజరాత్ టైటాన్సా? లేక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరా? అనేది.. మంగళవారం జరిగే ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌తో తేలిపోనుంది. ఆర్సీబీ గెలిస్తే.. క్వాలిఫైయర్ 1లో పంజాబ్‌తో తలపనుంది. ఒక వేళ లక్నో గెలిస్తే.. ఆర్సీబీ ఎలిమినేటర్‌లో ముంబైతో ఆడనుంది. కాగా.. పంజాబ్ కింగ్స్ దాదాపు 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్‌కు వెళ్లింది. అది కూడా టాప్ 2లో లీగ్ మ్యాచ్‌లు ఫినిష్ చేసి.. క్వాలిఫైయర్ 1 ఆడనుంది. పంజాబ్ కింగ్స్ ఇలాంటి ప్రదర్శన కనబరుస్తుందని టోర్నీ ఆరంభంలో ఎవరు ఊహించి ఉండరు. కానీ, ఓ ప్లేయర్ మాత్రం చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పాడు. పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి అయ్యేసరికి టేబుల్ టాపర్‌గా ఉంటుందని. అతను చెప్పినట్లు.. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి.. క్వాలిఫైయర్ 1లో తలపడేందుకు రెడీ అయిపోయింది. మరి పంజాబ్ కింగ్స్ కచ్చితంగా టాప్ 2లోనే ఉంటుందని చెప్పిన ఆ ప్లేయర్ మరెవరో కాదు.. ఆ జట్టు పొరపాటును వేలంలో కొనుగోలు చేసిన శశాంక్ సింగ్. గత ఐపీఎల్ సీజన్‌లో శశాంక్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. దీంతో అతన్ని ఐపీఎల్ 2025 కోసం కూడా పంజాబ్ కింగ్స్ రిటెన్ చేసుకుంది. ఈ ఏడాది కూడా అతని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అలాగే ఆ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా రావడం కూడా పంజాబ్‌కు బాగా కలిసి వచ్చింది. అయితే.. మార్చ్ 17న ప్రముఖ యూట్యూబర్ శుభంకర్ మిశ్రాతో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. శశాంక్ చాలా నమ్మకంగా పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తర్వాత నంబర్ వన్ స్థానంలో ఉంటుందని చెప్పాడు. అతను అలా చెప్పడంతో శుభంకర్ మిశ్రా నవ్వాడు. ఇది జరగకపోతే.. తర్వాత నిన్ను ట్రోల్ చేస్తారంటూ శశాంక్‌ను వారించినా కూడా లేదు లేదు ఈ సారి టీమ్ అద్భుతంగా సెట్ అయింది. మేం కచ్చితంగా టాప్ 2లో ఉంటామంటూ పేర్కొన్నాడు. ఇప్పుడు అతను చెప్పినట్లే జరిగింది. ప్రస్తుతం ఆ వీడియో వైరల్‌గా మారింది.



తెలుగురాష్ట్రం దినపత్రిక

# పెళ్లి పీటలెక్కనున్నఅక్కినేని అఖిల్



అక్కినేని కుటుంబంలో పెళ్లి బజా.. అఖిల్ పెళ్లి ఘనంగా జూన్ 6న!తెలుగు చిత్రసీమలో ఒక ప్రముఖ నటుల కుటుంబం అయిన అక్కినేని వారింట పెళ్లి శుభకార్యం జోరుగా జరగబోతోంది. ఈ తరానికి చెందిన యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటి వాడవుతాడన్న వార్త ఇప్పుడు ఫిల్మ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ వ్యాపారవేత్త అజహర్ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్ రవ్‌డ్జీతో అఖిల్ వివాహం జరగనుందని వార్తలు వెల్లివిరుస్తున్నాయి. జూన్ 6న ఈ వివాహ వేడుక హైదరాబాద్‌లోని ఓ ఖాసా ప్రైవేట్ వెన్యూలో వైభవంగా జరగనుందని తెలుస్తోంది.ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానం కలిగిన వ్యాపారవేత్త కుమార్తెజైనబ్ రవ్‌డ్జీ ముంబైకి చెందిన బడా బిజినెస్ ఫ్యామిలీకి చెందినవారు. ఆమె తండ్రి మల్టీనేషనల్ కంపెనీల్లో భాగస్వామిగా ఉన్నారు. జైనబ్ స్వయంగా కూడా ఫ్యాషన్ మరియు డిజైన్ రంగాల్లో మక్కువ కలిగిన వ్యక్తి. ముంబైలో డిజైనర్ స్టోర్ నడుపుతూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏర్పరుచుకుంది. అఖిల్, జైనబ్ ఇద్దరూ మొదటగా ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమయ్యారు. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారి, కుటుంబ సభ్యుల సమ్మతితో గత ఏడాది నవంబర్ 26న నిశ్చితార్థం జరిగింది. ఆ వేడుకకు సమంత, నాగార్జున, నాగచైతన్య, అమలతో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు.నిశ్చితార్థం అనంతరం అఖిల్ మరియు జైనబ్ పలు సార్లు విదేశీ టూర్లకు వెళ్లిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిద్దరి కెమిస్ట్రీ చూసిన అభిమానులు "పెళ్లెప్పుడంట!" అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను నింపేశారు. తాజాగా జూన్ 6న వివాహ తేదీగా నిర్ణయించారని, వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిసింది. పెళ్లి వేడుకలు మూడు రోజుల పాటు జరిగే అవకాశముందని, హల్దీ, మెహందీ, సంగీత్ వంటి పంజాబీ స్టైల్ సెలబ్రేషన్స్ ప్లాన్ చేస్తున్నట్టు నికటవర్గ వర్గాల సమాచారం.అక్కినేని ఫ్యామిలీ నుండి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడకపోయినా, జూన్ మొదటివారంలో హైదరాబాద్ లో పెద్ద సంఖ్యలో సెలబ్రిటీ హంగామా కనిపించనుంది. వివాహ వేడుక అనంతరం అఖిల్-జైనబ్ హనీమూన్ కోసం యూరప్‌కి వెళ్లే అవకాశముందని తెలుస్తోంది. ఈ పెళ్లి అనంతరం అఖిల్ సినిమాలకు కొంత గ్యాప్ ఇవ్వనున్నాడా లేక వెంటనే షూటింగ్‌లలో బిజీ అవుతాడా అనే విషయంపై క్లారిటీ రాలేదు.అభిమానుల హర్షాతిరేక స్పందనఈ పెళ్లి వార్తలతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. "ఇది అసలైన ప్రేమకథ" అని కొందరు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు "ఇది తెలుగులో వచ్చిన అక్కినేని శుభకార్యం" అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అఖిల్ చివరిగా నటించిన ఏజెంట్ సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోయినప్పటికీ, ఈ వివాహం ద్వారా అతని వ్యక్తిగత జీవితం కొత్త మలుపు తిరగనుంది.

# స్టోరీ రివీల్ చేయడమేనా మీ ఫెమినిజం ...





టాప్ హీరోయిన్ దీపికపై దర్శకుడు వంగ సందీప్ గుస్సా..కబీర్ సింగ్, యానిమల్ చిత్రాలతో బాలీవుడ్లో ప్రకంపనలు రేపిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. ఈ రెండు చిత్రాలూ ఒకదాన్ని మించి ఒకటి బ్లాక్ బస్టర్లు కాగా.. ఈ చిత్రాల మీద విమర్శలు చేసిన అక్కడి క్రిటిక్స్, సినీ జనాలను సందీప్ ఎంత దీటుగా ఎదుర్కొన్నాడో తెలిసిందే. కట్ చేస్తే.. సందీప్ కొత్త చిత్రం 'స్పిరిట్' ఇంకా మొదలు కాకముందే బాలీవుడ్ అతణ్ని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. ఈ చిత్రానికి ముందు కథానాయికగా ఎంపికైన దీపికా పదుకునే అనూహ్యంగా తప్పుకుంది. అనేక కండిషన్లు పెట్టడం వల్లే ఆమెకు సందీప్ గుడ్ బై చెప్పేశాడని వార్తలొచ్చాయి. ఆమె స్థానంలో 'యానిమల్'లో ప్రత్యేక పాత్ర చేసిన త్రిప్తి డిమ్రీ కథానాయికగా ఎంపికైంది.ఐతే అంతటితో కథ ముగియలేదు. బాలీవుడ్ మీడియాలో వరుసగా సందీప్‌ను టార్గెట్ చేస్తూ కథనాలు మొదలయ్యాయి. 'ఎ' రేటెడ్ సీన్లు ఉండడం వల్ల దీపిక ఈ సినిమా నుంచి తప్పుకుందంటూ, సందీప్ అన్ ప్రొఫెషనల్ అని.. ఇలాంటి స్టోరీస్ వస్తున్నాయి. ఐతే సందీప్ ఇలాంటి వాటికి బెదిరే రకం కాదు. ఊరుకునే రకం కూడా కాదు. పీఆర్ స్టంట్స్ మొదలుపెట్టిన దీపికకు గట్టిగా కౌంటర్ ఇచ్చేశాడు. సోమవారం అర్ధరాత్రి వేళ 'ఎక్స్' ద్వారా దీపిక పేరు ఎత్తకుండానే ఆమె మీద బాంబు వేశాడు సందీప్.తాను ఒక ఆర్టిస్టుకు కథ చెప్పానంటే అది పూర్తి నమ్మకంతోనే చేస్తానని.. కానీ ఆ కథను బయటపెట్టేయడం ద్వారా ఆ వ్యక్తి తన స్వభావాన్ని చాటిచెప్పారని సందీప్ వ్యాఖ్యానించాడు. తన కథను బయటపెట్టేయడమే కాక, ఒక యంగ్ యాక్టర్‌ను తక్కువ చేయడం గురించి ప్రస్తావిస్తూ.. ఇదేనా ఫెమినిజం అని ప్రశ్నించాడు సందీప్. ఒక సినిమా కోసం ఏళ్లు కష్టపడతామని చెబుతూ.. ఫిలిం మేకింగే తనకు అన్నీ అని.. అది ఆ వ్యక్తికి ఎప్పటికీ అర్థం కాదని సందీప్ అన్నాడు. మొత్తం కథను బయటపెట్టేసినా తనకు పోయేదేమీ లేదన్న సందీప్.. 'డర్టీ పీఆర్ గేమ్స్' అనే హ్యాష్ ట్యాగ్స్ కూడా జోడించాడు. ఇది దీపికను ఉద్దేశించిన ట్వీటే అని అందరికీ అర్థమైపోవడంతో ఆమె మీద, బాలీవుడ్ పీఆర్ మాఫియా మీదా నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.


# క్రూయిజ్ షిప్‌లో నవ్వులసునామీ.. 'హౌస్‌ఫుల్ 5' ట్రైలర్ వచ్చేసింది




బాలీవుడ్‌లో నవ్వుల జాతర సృష్టించిన 'హౌస్‌ఫుల్' ఫ్రాంచైజీ నుంచి తాజాగా మరో చిత్రం రాబోతుంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నాలుగు చిత్రాలు రాగా.. తాజాగా 5వ చిత్రం రాబోతుంది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. తరుణ్ మన్సుఖానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. నడియాడ్‌వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాడ్‌వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 06న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక లగ్జరీ క్రూయిజ్ షిప్‌లో జరిగే మర్డర్ మిస్టరీ చుట్టూ ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఒక బిలియనీర్ హత్యకు గురవగా.. అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్ పాత్రలు నిందితులుగా ఉంటాయి. అయితే ఆ హత్య చేసింది ఎవరనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.ఈ చిత్రం బాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో అతిపెద్ద తారాగణాలలో ఒకటిగా నిలిచింది. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, ఫర్దీన్ ఖాన్, శ్రేయాస్ తల్పడే, నానా పటేకర్, డీనో మోరియా, నర్గీస్ ఫక్రి, సోనమ్ బజ్వా, చిత్రాంగద సింగ్, సౌందర్య శర్మ, చుంకీ పాండే, జానీ లివర్, నికితిన్ ధీర్, రంజీత్ తదితరులు నటించబోతున్నారు.

# డైరెక్టర్‌కు గిఫ్ట్ ఇచ్చిన విజయ్ దేవరకొండ





యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్‌కు స్టార్ హీరో విజయ్ దేవరకొండ ఒక ప్రత్యేకమైన బహుమతి ఇచ్చారు. ఇది సాధారణ గిఫ్ట్ కాదు. గిఫ్ట్ వెనుక ఉంది, ఉంది! విజయ్ దేవరకొండ తన 'రౌడీ' బ్రాండ్‌కు సంబంధించిన స్పెషల్ షీ టర్ట్స్ దుస్తులను అనిరుధ్‌కు బహుమతిగా ఇచ్చారు. వీటితో పాటు, తనతో పాటు ఉండే షటిల్ బ్యాట్‌ను కూడా గిఫ్ట్ చేశారు.ఈ గిఫ్ట్ ప్యాక్‌ను స్వయంగా అందజేస్తూ, అనిరుధ్‌కి కృతజ్ఞతలు తెలిపారు విజయ్. ఈ సన్నివేశం వీడియో రూపంలో వైరల్ అవుతోంది.ఈ హృదయానికి హత్తుకునే వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తన ఎక్స్ (మాజీగా ట్విట్టర్) ఖాతాలో షేర్ చేసింది. ఫ్యాన్స్ ఈ వీడియోను ఎంతో ఇష్టపడుతున్నారు.'కింగ్ డమ్' మూవీ నేపథ్యంలో ఈ గిఫ్ట్ మరేదో సందర్భంలో కాదు. విజయ్ దేవరకొండ నటించిన తాజా సినిమా 'కింగ్ డమ్'తో అనిరుధ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు.అనిరుధ్ ఈ చిత్రానికి అందించిన మ్యూజిక్ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ చేసింది. సినిమా పాటలకు యూత్ నుంచి అద్భుత స్పందన వచ్చింది.జులై 4న థియేటర్లలో 'కింగ్ డమ్'ఈ హైప్‌తో కూడిన భారీ చిత్రం జులై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రేక్షకుల్లో ఇప్పటికే అంచనాలు తారాస్థాయికి చేరాయి. విజయ్ %-% అనిరుధ్ కాంబినేషన్‌కి మాస్ ఫాలోయింగ్ ఉంది.విజయ్ దేవరకొండ ఇచ్చిన ఈ గిఫ్ట్ కేవలం అభిమానానికి నిదర్శనం కాదు. ఇది టీమ్‌కు ధన్యవాదం తెలిపే ఒక గొప్ప పద్ధతి. అనిరుధ్‌తో ఉన్న స్నేహానికి ఈ గిఫ్ట్ ఒక గుర్తుగా నిలుస్తుంది.అభిమానులు హ్యాపీ!ఈ వీడియో చూసిన అభిమానులు "బాస్ లెవెల్ జెచర్", "రౌడీ బ్రదర్ స్టైల్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. రౌడీ బ్రాండ్‌కు మళ్ళీ క్రేజ్ వచ్చినట్టు అనిపిస్తోంది.విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్ కాంబోకు ప్రేక్షకుల ఆశలు అమితంగా ఉన్నాయి. సినిమా టీజర్, పాటలు ఇప్పటికే పాజిటివ్ బజ్ తెచ్చాయి.

# టాలీవుడ్ స్టార్ సింగర్ ఇంట్లో కరోనా కలకలం.. వైరస్ లక్షణాలు ఇవే..!



కరోనా మహమ్మారి పంజా విసురుతుంది. ఈ మహమ్మారి 2019 నుంచి 2022 వరకు ప్రపంచవ్యాప్తంగా ఎంతటి ప్రభావాన్ని చూపిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఆసియా దేశాల్లో ముఖ్యంగా సింగపూర్, హాంకాంగ్‌లో కేసులు మళ్లీ పెరుగుతుండడం, ఇప్పుడు ఇండియాలో కూడా ఇది క్రమంగా వ్యాపిస్తుండడంతో ప్రజలు భయబ్రాంతులకి గురవుతున్నారు. సామాన్యులు, సెలబ్రిటీలు అనే తేడా లేకుండా దేశంలో చాలా మంది కరోనా బారిన పడుతున్నారు. దాదాపు వెయ్యికి మందికి పైగా దేశంలో కరోనా బారిన పడినట్టు తెలుస్తుంది. సినీ పరిశ్రమ విషయానికి వస్తే.. ఇటీవల మహేష్ బాబు మరదలు, ప్రముఖ బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ కు కరోనా పాజిటివ్ అని తేలింది.ఆ తర్వాత బాలీవుడ్ ప్రముఖ నటి నికితా దత్తాకు కొవిడ్-19 పాజిటివ్ అని తేలింది. ఆమెతో పాటు ఆమె తల్లికి వైరస్ సోకింది. తాజాగా టాలీవుడ్ స్టార్ సింగర్ స్మిత తల్లి కూడా ఈ వైరస్ బారిన పడింది.ఈ విషయాన్ని స్మిత తల్లి జోగుళాంబ తెలియజేస్తూ.. కరోనా కొత్త వేరియంట్ లక్షణాల గురించి ఇలా చెప్పుకొచ్చింది. ముచ్చటగా మూడు వ్యాక్సిన్లు తీసుకున్నా మూడవ సారి కోవిడ్ నన్ను పలకరించింది. ఈ కోవిడ్ వేరియంట్ లక్షణాల గురించి చెబుతూ.. ఒక రోజు జ్వరంతో నిద్రలేచాను, రెండవ రోజు తలనొప్పి, మూడవ రోజు గొంతు నొప్పి, నాల్గవ రోజు జలుబు, ఐదవ రోజు కడుపు నొప్పి ఇలా రోజుకొక కొత్త లక్షణం తో ఈ వేరియంట్ "సకల కళా వల్లభన్" లా ఉంది. ఏ వేరియంట్ అయినా వెళ్తూ వెళ్తూ విపరీతమైన బలహీనతను వదిలి వెళుతుంది,దాని నుండి బయట పడాలంటే చాలా సమయం పడుతుంది. అందుకే మాస్కులు బయటకు తీయండి, సురక్షితంగా ఉండండి. కేసుల్లేవు అనేది భ్రమ, ఎవరు టెస్ట్ చేయించుకోవడం లేదు అనేది వాస్తవం అంటూ స్మిత తల్లి ఎక్స్ ద్వారా తెలిపింది. ఇక వాక్సీన్ సామర్థ్యాన్ని అస్సలు తీసెయ్య లేము. వ్యాక్సిన్ శరీరం లో ఉంది కాబట్టి కోవిడ్ ఊపిరితిత్తుల దాకా వెళ్ళడం లేదు, వెళ్తే ఏం జరిగిందో గతం లో అందరూ చూసిందే అని వరుసగా ట్వీట్లు చేశారు జోగుళాంబ. ప్రస్తుతం ఈ పోస్టులు నెట్టింట వైరలవుతుండగా, ఈమె కరోనా నుంచి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# త్వరలోనే పహల్గామ్ ను దర్శిస్తామన్న కమలహాసన్



తమిళ హీరో కమలహాసన్ తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతుతోంది. ఈ తరుణంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను ఉద్దేశపూర్వకంగానే తగ్గించామని కమలహాసన్ స్పష్టం చేశారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సంబరాలు చేసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం 'థగ్ లైఫ్' సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ పలు కీలక విషయాలను పంచుకున్నారు. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శింబు, త్రిష వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా గురించి కమల్ మాట్లాడుతూ, " 'థగ్ లైఫ్' చిత్రాన్ని అనేక భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందించాం. చిత్ర బృందం మొత్తం ఎంతో కష్టపడి పనిచేసింది. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.వేడుకలుజిఅయితే, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్నందున, దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని కమల్ చెప్పారు. "ఇలాంటి సమయంలో మనం సినిమా వేడుకలు ఘనంగా జరుపుకోవడం సమంజసం కాదు. అందుకే మా సినిమా ఈవెంట్లను చాలా వరకు వాయిదా వేసుకున్నాం. ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం లేదు" అని ఆయన వివరించారు. త్వరలోనే పహల్గామ్ ను దర్శిస్తామన్న కమలహాసన్ త్వరలోనే పహల్గామ్ ను దర్శిస్తామన్న కమలహాసన్ ప్రోత్సహించడం త్వరలోనే తాను కశ్మీర్‌లోని పహల్గామ్ కు వెళతానని కమల్ హాసన్ ప్రకటించారు. "పహల్గామ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం మనందరి బాధ్యత. అది కూడా నా దేశంలో అంతర్భాగమే. అక్కడికి వెళ్లి పర్యాటకులకు ధైర్యం చెప్పి, భరోసా కల్పిస్తాను. దేశంలోని అన్ని ప్రాంతాలు మనవే. ఎక్కడ ఏ ఆపద వచ్చినా స్పందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఆ బాధ్యతతోనే నేను ఇప్పటివరకు నడుచుకుంటున్నాను" అని తెలిపారు. 'థగ్ లైఫ్' చిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం తనకు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339